## చెన్నూరు రిజర్వాయర్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని చెన్నూరు రిజర్వాయర్ అభివృద్ధి పనులను యశస్వినిరెడ్డి సోమవారం పరిశీలించి రిజర్వాయర్ పరిసర ప్రాంతాలను సందర్శించి జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ పనుల నాణ్యత, వేగం, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పనులను మరింత వేగవంతం చేయాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా రైతులకు సాగునీటి అవసరాలు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యాలు సమయానికి అందేవిధంగా ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రిజర్వాయర్ పూర్తి అయితే పరిసర గ్రామాల రైతులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతుందని, నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆమె చెప్పారు. పనుల నాణ్యత విషయంలో ఎటువంటి ఎటువంటి లోపాలు ఉండకూడదని, అధికారులు తరచూ పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు.

## ఐఐటి అడ్వాన్స్‌డ్ ఫలితాలలో శివాని ప్రభంజనం



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** సోమవారం ప్రకటించిన ఐఐటి అడ్వాన్స్ డ్ 2026 ఫలితాలలో" శివాని జూనియర్ కళాశాలల విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి అత్యుద్భుత ర్యాంకులు సాధించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం అందరికి సాధ్యమే. కానీ సాధారణ విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చి దిద్దడం శివానికే సాధ్యం అని ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ టి. స్వామి తెలిపారు. ఈ ఫలితాలలో జే. బాల క్రిష్ణ 555 ర్యాంకు, జి. నిషాల్ 1329 ర్యాంకు, ఆర్ దత్తు 1515 ర్యాంకు, బి. సిద్దార్థ 2423 వ ర్యాంకు, బి. గణేష్ 2927 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలను సాధిస్తూ నేడు ప్రకటించిన ఐఐటి అడ్వాన్స్ డ్2026 ఫలితాలలో ఆల్ ఇండియా ర్యాంకు లు సాధించిన శివాని విద్యార్థిని విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ టి. స్వామి, ప్రిన్సిపల్స్ జి. సురేందర్ రెడ్డి, వి. చంద్రమోహన్, డైరెక్టర్లు టి.. రాజు, ఎన్. రమేష్, ఏ. మురళీధర్, వి. సురేష్, ఎస్. సంతోష్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## నిర్మాణ పనులు గడువులోగా పూర్తి :పరకాల ఎమ్మెల్యే



**పజాపక్షం /నడికూడ :** నడికూడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి,నూతన గోదాములు,పరకాల ఇందిరా మహిళా డైరీ కి సంబంధించి బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్స్ భవనాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు.ఎమ్మెల్యే వెంటా పరకాల ఎఎంసి చైర్మన్ రాజిరెడ్డి,సర్పంచ్‌లు కుడ్ల మలహాల్ రావు,రవీందర్ యాదవ్.బుర్ర దేవేందర్,తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవానికి ఏర్పాట్లు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో మినిట్ టు మినిట్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఘనంగా వేడుకలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ముఖ్య అతిధి నేడు ఉదయం 7:25 గంటలకు కెటిపిపి చెల్పూర్‌లోని గోదావరి విశ్రాంతి భవనం నుండి బయలుదేరి జిల్లా కేంద్రం లోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు పుష్పాంజలి ఘటిస్తారని తెలిపారు. అనంతరం ఐడిఒసి కార్యాలయానికి చేరుకుని ఐడిఒసి వద్ద గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ హానర్) స్వీకరణ అనంతరం, ముఖ్య అతిథి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం, తెలంగాణ గీతం ఆలాపనలో పాల్గొంటారని తెలిపారు. తదుపరి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించి రాష్ట్ర సాధనలో అమరుల కుటుంబ సభ్యులను సత్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు అనంతరం హైటీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది ఉదయం 7.30 గంటల వరకు ఐడిఓసి కార్యాలయానికి చేరుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు : కలెక్టర్

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యాన్ని త్వరగా వేగవంతం చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు సూచించారు. సోమవారం మండలంలోని నెల్లుట్ల నవాబుపేట, వడిచర్ల, గ్రామాలలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అకస్మాదికంగా ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు, ఎన్ని లారీలు, ట్రాక్టర్లు తరలించారని, ఏ సమయంలో మిల్లులకు పంపించారని, నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఓపిఎంఎస్ లు ఎన్ని పూర్తి చేశారో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ధాన్యం నిల్వ లేకుండా, రైతుల ప్రయోజనాలే దేంగా కొనుగోలు కేంద్రాల పనితీరు ను నియంతరం పర్యవేక్షిస్తూ వేగవంతమైన చర్యలు తీసుకుంటామని రైతులకు వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహకులు సునీత అన్నపూర్ణ రామ అన్నపూర్ణ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సరస్వతి అంత్య పుష్కరాలు

### పుష్కర స్నానాలు ఆచరించిన పలువురు మంత్రులు



**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో మే 21 నుండి ఈ నెల1 వరకు 12 రోజుల పాటు కొనసాగిన సరస్వతి అంత్య పుష్కరాలు సోమవారం వైభవంగా ముగిసాయి. క్షేత్రంలో సరస్వతి అంత్య పుష్కరాల ముగింపుకు సోమవాం చివరి రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి త్రివేణి సంగమ తీరానికి భారీ ఎత్తున పోటెత్తిన భక్తులు త్రివేణి సంగమ సరస్వతి తీరంలో భక్తి శ్రద్ధలతో పుష్కర పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా త్రివేణి తీర ప్రాంతం పష్కర భక్తులతో నిండిపోయి భక్త జన సందోహంగా మారింది. ఆలయానికి భారీ సంఖ్యలో భక్త జనం పోటెత్తడంతో క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి.రాష్ట్ర ప్రభుత్వం సరస్వతి అంత్య పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకు ండా ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో జిల్లా యంత్రా ంగం ప్రత్యేక ప్రణాళికల రూపకల్పనతో గత రెండు నెలలుగా ఏర్పాట్ల పనులపై దృష్టి సారించారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమ పుష్కర ఘాట్ వద్ద భారీ సెట్టింగులతో ఏర్పాటు చేసి 12 రోజుల పాటు ప్రతి రోజు కాశీ పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన నవరత్న మాలా హారతీ ప్రత్యేక ఆకర్షణగా నిలువగా ఈ కార్యక్రమంలో పాల్గొని వీక్షించిన పీఠాధిపతులు, మంత్రులు, ఉన్నతాధికారులు,భారీ ఎత్తున హాజరైన భక్తులకు నవరత్న మాలా హారతి కనువిందుగా ప్రత్యేక అనుభూతులు మిగిల్చింది.

**పుష్కర స్నానం ఆచరించిన మంత్రి వివేక్**

సరస్వతి అంత్య పుష్కరాలకు చివరి రోజైన సోమవారం త్రివేణి సంగమ సరస్వతి తీరంలో పలువురు ప్రముఖులు వేర్వేరుగా పుష్కర స్నానం ఆచరించారు. రాష్ట్ర కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణతో కలిసి త్రివేణి సంగమ తీరంలో పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పుష్కరాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ పవిత్ర త్రివేణి సంగమంలో భారీగా తరలివచ్చిన భక్తులు పుష్కర స్నానాలు ఆచరించారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాలను వచ్చే సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సంకల్పించిందని మంత్రి తెలిపారు.

**పుష్కర స్నానం ఆచరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

సరస్వతి అంత్య పుష్కరాల చివరి రోజు సందర్భంగా సోమవారం రాష్ట్ర ఎస్‌సి,ఎస్‌టి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించారు. నది తీరంలో పుణ్య స్నానం ఆచరించిన మంత్రి అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే గోదావరి పుష్కరాలను బాసర నుండి భద్రాచలం వరకు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయడం పట్ల ముఖ్య మంత్రికి, మంత్రి శ్రీధర్ బాబు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేదు

### కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ప్రజాపక్షం/ములుగు:**ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో జా ప్యానికి తావు లేకుండా చూడాలని అధికారుల ను ఆదేశించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 100 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 25, పెన్షన్లకు 37, ఇతర శాఖలకు సంబంధించనవి 38 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టు తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిసూ పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, ఇన్‌చార్జి ఆర్‌డిఓ ప్రతాప్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత

### ఒకే రోజు అత్యధికంగా 495అర్జీలు



**ప్రజాపక్షం/జనగామ :**ప్రజావాణి ధరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ బెన్షాలోంతో కలిసి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం ఒకే రోజు 495అర్జీలు రావడం విశేషం. వ్యక్తిగత సమస్యలతో పాటు భూ సమస్యలు, పించన్, ఇళ్లు ఇలా అనేక సమస్యలపై కలెక్టర్‌కు అర్జీలు సమర్పించగా కలెక్టర్ వాటిని స్వయంగా స్వీకరించి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి ధరఖాస్తులకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని, వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అధికారులు ప్రజల సమస్యలు గుర్తించి పరిష్కరిస్తే వారు ఎప్పటికి గుర్తు పెట్టుకుంటారన్నారు. జిల్లా పరిషత్ సిఇఒరంగారావు, హౌసింగ్ పిడి మాతృనాయ క్, కలెక్టరేట్ ఎఒరవికిరణ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి**

పర్యావరణ దినోత్సవంలో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో స్వచ్ఛ భారత్ గ్రామీణ మిషన్ అమలులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు నిర్వయించనున్న పర్యావరణ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా రోజు వారి ప్రణాళికలో భాగంగా ఘన వ్యర్థాల నిర్వాహణ నిబంధనలు2026 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యతనే కాకం పడా ప్రతి పౌరుడు నైతిక బాధ్యత అనే విషయం మరిచిపోవద్దు లన్నారు. జూన్ 1 నుండి 5 వరకు జిల్లాలో నిర్వయించినున్న ర్యాలీలు, పరిశుభ్రత కార్యక్రమాలు, చెత్త వర్గీకరణ అవగాహన సదస్సులలో ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఒ ఆర్ భాస్కర్, అదనపు డిఆర్‌డిఒ నూరుద్దీన్, జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ కో ఆర్డినేటర్ కర్ణాకర్ పాల్గొన్నారు.

## త్యాగాలు ఒకరివైతే... రాజ భోగాలు మరొకరివా?

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం / వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సుదీర్ఘంగా జరిగిన పోరాటాలలో త్యాగాలు చేసిన వారు ఒకరైతే భోగాలు అనుభవిస్తున్నది మరొకరిని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. 1969 తొలి దశ ఉద్యమంలో 360 మందికి పైగా ముక్కు పచ్చలారని యువ కిశోరాలు నేల కొరిగారని, మలిదశ ఉద్యమంలో 1200 కు పైగా ప్రాణ త్యాగం చేశారన్నారు. 1946 48 వరకు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, దొరల భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేలకు మందికి పైగా అమరులైనారని గుర్తు చేశారు. ఆ పోరాటంలో తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అయితే, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలి దశ పోరాటంలో మార్కండేయ, మలిదశ పోరాటంలో శ్రీకాంత్ చారి, ఈ అన్ని పోరాటాలలో బిసి,ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ బడుగు బలహీనవర్గాలకు చెందిన వారే ముందు వరసలో ఉన్నారని, త్యాగాలు చేశారని గుర్తు చేశారు. పోరాటాలలో త్యాగాలలో ముందు వరుసలో ఉన్న బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారం అందని ద్రాక్ష గానే మిగిలిందన్నారు. ఇటీవల కాలంలో జరుగుతున్న బిసి ఉద్యమాల ఫలితంగా బిసి వర్గాల్లో రాజకీయ చైతన్యం పెరుగుతున్నదని అందుకు ఇటీవల జరిగిన స్థానిక పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల్లో సాధించని ఘన విజయాలే నిదర్శనం అన్నారు. ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అమలు పరచకుండ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో జూన్ 2న జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర 13 వ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి ఊరూర, వాడ వాడలో జరిగే కార్యక్రమాలలో ప్రజలంతా పాల్గొని సామాజిక తెలంగాణ సాధన కోసం ప్రతిన బూనాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం లంచం ఇవ్వొద్దు

### ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ప్రజాపక్షం/గార్ల;** ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, బిల్లుల విషయంలో ఎవరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వరాదని,లంచం తీసుకున్నా,లంచం ఇచ్చినా, వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇల్లందు శాసన సభ్యుడు కోరం కనకయ్య హెచ్చరించారు. మండల కేంద్రంలో పూర్తయిన ఇందిరమ్మ ఇల్లును సోమవారంనాడు స్థానిక సర్పంచ్ బానోత్ పార్వతితో కలసి ఎమ్మెల్యేకోరం కనకయ్య ప్రారంభించారు.రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ మొదలు కాక ముందే మండలంలో కొందరు కాంగ్రెస్ నాయకులు షాడో సర్పంచ్‌లు వసూళ్ళ దందా మొదలు పెట్టారని మండలంలో ప్రచారం జోరందుకోవడంతో గార్ల పర్యటనకు వచ్చినఎమ్మెల్యే కోరం కనకయ్యను పత్రికా విలేకరులు ఇట్టి విషయంపై వివరణ కోరగా ఆయన ఈ విదంగా స్పందించారు. ప్రజాప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విష యంలో గాని, బిల్లుల విషయంలో గాని ఎవరైనా లంచం అడిగతే వారు సొంత పార్టీ నాయకులైనా అధికారులైనా ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, లబ్ధిదారుల్లో ఎవరైనా లంచం ఇచ్చినట్లు తేలితే వారి ఇళ్లను రద్దు చేస్తామని హెచ్చరించారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా ఇందిరమ్మ కమిటీలదేనని వారు తప్పు చేసినా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో మండల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్,ఎంపిడిఒ మంగమ్మ,తహసీల్దార్ శారద,హౌసింగ్ ఎఇ మల్లికార్జున్,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,సర్పంచులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కాట్రపల్లిలో మంచినీటి కష్టాలు

### ఖాళీ బిందెలతో మహిళల ఆందోళన



**ప్రజాపక్షం/రాయపర్తి:**ఎండలు దంచుతున్నాయి గొంతులు ఎండుతున్నాయి. మంచినీళ్లు దొరకక గ్రామస్తులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. దీనితో ఆగ్రహం చెందిన మహిళలు ఖాళీ బిందెలతో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు మోకాళ్లపై నిలబడి కలెక్టర్‌కు నమస్కారం చేస్తూ నిరసన వ్యక్తం చేసిన సంఘటన మండలంలోని కాట్రపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గ్రామంలోని గత మూడు నెలలుగా మంచినీళ్లు రావడం లేదని ఎన్నిసార్లు గ్రామ సర్పంచ్, కార్యదర్శులకు విన్నవించుకున్న వారు పట్టించుకోవడం లేదని వాపోయారు. అసలే ఎండాకాలం అని మంచినీళ్లు దొరకకపోతే మేము ఏం తాగాలని ప్రశ్నిస్తున్నారు. ఎండాకాలం కావడంతో గ్రామాలలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని కలెక్టర్‌తో సహాపై అధికారులందరూ ప్రతి రోజు చెప్తూ ఉంటే మా గ్రామంలో మాత్రం ఏ రోజు ఆ నియమాలు పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి మా గ్రామంలోని సర్పంచ్, కార్యదర్శిపై చర్యలు తీసుకొని మంచినీటి కష్టాలు రాకుండా చూడాలని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి సత్వర చర్యలు చేపట్టాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బస్ సర్వీస్‌లు సద్వినియోగం చేసుకోవాలి

### వేలేరు నుండి హైదరాబాద్‌కు నూతన బస్ సర్వీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం /వేలేరు :** వేలేరు నుండి హైదరాబాద్ వెళ్లే కొత్త ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీస్‌కు వేలేరు మండల కేంద్రంలోని అంబేద్క ర్ చౌరస్తాలో సోమవారం జనగామ డిపో మేనేజర్ స్వాతి, గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే,మాజీఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి జెండా ఊపి ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈకొత్త బస్ సర్వీస్ వేలేరులో ఉదయం 04.00గంటలకు ప్రారంభమై కమ్మరిపేట,బండతండ,నారాయణగిరి,ముప్పారం,సాయిపే ట,క్యాతంపల్లి,పెద్ద పెండ్యాల,కరుణాపురం మీదుగా సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టాండ్‌కు ఉదయం 08.00గంటలకు చేరుకుంటుందని తెలిపారు.తిరిగి సాయంత్రం 04.00 గంటలకు సికింద్రాబాద్ నుండి బయలు దేరి రాత్రి 08.00గంటలకు వేలేరుకు చేరుకుటుందని తెలిపారు.ప్రయాణీకులు ఈబస్ సౌకర్యాన్ని స ద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈఎక్స్‌ప్రెస్ ద్వారా మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని సద్వినిమోగం చేసుకోవాలని కోరారు.జూన్ 2 నుండి వేలేరు వరకు వచ్చే బస్‌లను గొల్లకిష్టంపల్లి వరకు పొడిగించనున్నట్లు ప్రకటించారు.ఈబస్ సర్వీస్ వెళ్లే ఆయాగ్రామాల ప్రజలు,ప్రయాణీకులు ఆర్‌టిసి సంస్థలను కాపాడడమేకాకుండా సిబ్బందికి సహకరించాలని కోరారు.కార్యక్రమంలో జనగామ ఆర్‌టిసి డిపో మేనేజర్ స్వాతి,వేలేరు,ధర్మసాగర్ మండలాల సర్పంచ్‌లు బిల్ల యాదగిరి,అశోక్,మనోజ్,తహసీల్దార్ కోమి,ఎంపిడొ అనిల్,పిఆర్ ఎఇ రూప,ఎపిఎం అనిత,ఎఒ కవిత,నాగరాజు,రామ్‌రెడ్డి,కండక్టర్ జుర్రు శ్రీనివాస్,డ్రైవర్ ప్రవీణ్‌కుమార్ ఇతర ప్రజా ప్రధినిధులు ,అధికారులు,కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక కృషి

### ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/భూపాలపల్లి:**మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి పట్టణంలోని మహిళా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 42 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి, ఇందిరా మహిళా శక్తి యూనిట్ల పంపిణీ 5 కోట్ల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పట్టణ పరిధిలో ప్రభుత్వ భూములు ఎక్కడ అందుబాటులో ఉన్నాయో గుర్తించి, వాటిని మహిళా సంఘాల అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌ఒ, ఆర్‌డిఒ అధికారులకు సూచించారు. మహిళా శక్తి కార్యక్రమం కింద పెట్రోల్ బంకులు సహా వివిధ ఆదాయ వనరుల కల్పనకు అందుబాటులో ఉన్న అవకాశాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, రెవెన్యూ డివిజన్ అధికారి, మండల రెవెన్యూ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్, ప్రజా ప్రతినిధులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో భారీగా గంజాయి పట్టివేత

### రూ.8లక్షల ముఠా గుట్టు రట్టు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాలు, వెస్ట్ జోన్ డిసిపిరాజమహేంద్ర నాయక్ మార్గదర్శకత్వంలో బచ్చన్నపేట పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. బచ్చన్నపేటలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో రూ.8లక్షల విలువైన 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన రాహుల్ అకలేకర్ ఒడిశాలోని బరంపూర్ నుంచి గుజరాత్‌లోని వల్సాడ్‌కు గంజాయిని తరలిస్తుండగా బచ్చన్నపేట బస్టాండ్ సమీపంలో టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో పట్టుబడ్డాడు. అతని వద్ద నుంచి 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితునిపై ఎన్‌డిపిఎస్ చట్టం 1985 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ప్రధాన సూత్రదారులుగా భావిస్తున్న అమర్, వినయ్, అక్రమ్ పరారీలో ఉండగా, వారికోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఈ సందర్భంగా నర్మెట సిఐ ఎం అబ్బయ్య, బచ్చన్నపేట ఎస్‌ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



## ఫిల్టర్ బెడ్ ప్రాంతాల్లో దొంగల బెడద నివారణకు చర్యలు

### ఎఐటియుసి నాయకుడు శైలేంద్ర సత్యనారాయణ

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్ పరిధిలోని ఫిల్టర్ బెడ్ ప్రాంతాల్లో పెరుగుతున్న దొంగతనాల బెడదను అరికట్టేందుకు యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టాలని ఎఐటియుసి నాయకుడు బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం కార్మికులను నేరుగా కలుసుకుని వారి సమస్యలు తెలుసుకున్న నాయకులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ కెకె 3 ఫిల్టర్ బెడ్, చెత్తలాపూర్ ఫిల్టర్ బెడ్ ప్రాంతాలు అటవీ ప్రాంతాలకు సమీపంలో ఉండటంతో రాత్రి వేళల్లో దొంగల సంచారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది భద్రతపై ఆందోళన నెలకొంటోందని, ఈ ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టి గస్తీని కట్టుదిట్టం చేయాలని కోరారు. సివిల్ డిపార్ట్‌మెంట్‌లో అనేక పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం విధుల్లో ఉన్న కార్మికులపై అదనపు పనిభారం పడుతోందని తెలిపారు. ఖాళీల కారణంగా పనుల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలపై స్పందించిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు కార్మికుల భద్రతతో పాటు శాఖ అభివృద్ధికి సంబంధించిన అంశాలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల సంక్షేమం, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. సివిల్ డిపార్ట్మెంట్ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు భీమనాధుని సుదర్శన్, కల్వల శ్రీనివాస్, గోవిందుల శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండలంలోని బన్సపెల్లి గ్రామంలో సోమవారం రోజున నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులు, గడ్డం రజిత, గడ్డం ముత్తవ్వ మాస్త సుశీల, స్వప్న గృహప్రవేశాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవాడికి సొంతింటికల సహకారం చేసుకోవడానికి ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించడంతో లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేసుకుని గృహప్రవేశాలు నిర్వహించారు. గ్రామానికి బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శి సౌందర్యకు గ్రామ ప్రజలు, సర్పంచ్ మల్లేష్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్, ఉప సర్పంచ్ ముత్యం గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## పల్లెల్లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను మండలంలోని పల్లె గ్రామంలో పూర్తిస్థాయిలో నిర్మించిన రెండు ఇందిరమ్మ లబ్ధిదారులు కొంపల్లి సౌందర్య, కొంపల్లిసుధాకర్ ఇల్లును మంగళవారం సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్, ఉపసర్పంచ్ సుంకపక రవి చేతుల మీదుగా ప్రారంభించారు. గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారులకు సర్పంచ్ దంపతులు స్వంత నిధులతో కానుకగా దుస్తులు అందజేసి మాట్లాడారు. గృహప్రవేశం చేసుకున్న ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలిపి మరో విడతలో ఇళ్లు లేని పేదవారికి కూడా ఇందిరమ్మ గృహాలను మంజూరు చేస్తామన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ మా కలను నెరవేర్చినందుకు ప్రజాపాలన ప్రభుత్వానికి సిఎం రేవంత్‌రెడ్డికి నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌కుమార్‌రెడ్డి మండల అధ్యక్షులు సురకంటి చిన్నారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి రాణా, వార్డు మెంబర్లు శాంతి, లావణ్య, మధుమిత, చంద్రశేఖర్, కారోబార్ బాపి పాల్గొన్నారు.



## ప్రజావాణి సమస్యలు సత్వర పరిష్కారంపై దృష్టి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అదికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి పిర్యాదును బాద్యతగా స్వీకరించి నిర్ణీత గడువు పరిష్కరించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో ని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని సమస్యల పరిష్కారం కోసం సంబందిత శాఖల అదికారులకు తగిన సూచనలు జారీ చేశారు. జిల్లాలో డివిజన్ వారీగా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 73 పిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్ కు 38 సంగారెడ్డి డివిజన్‌కు 05, అందోల్ డివిజన్‌కు 01, నారాయణ ఖేడ్ డివిజన్‌కు 09, జహిరాబాద్ డివిజన్‌కు 20 పిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఆ కార్య క్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత ,పాండు, జిల్లా అధికారులు ,రెవెన్యూ అధికారులు ,మున్సిపల్ కమిషనర్లు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలు కీలకపాత్ర పోషించాలి

### రాష్ట్ర మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు



**ప్రజాపక్షం/రెబ్బన :** చిన్నారులను సంపూర్ణ నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని రాష్ట్ర మంత్రి సీతక్క తెలిపారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం4లో వేసవి సెలవుల అనంతరం కేంద్రాల పునఃప్రారంభం సందర్భంగా 'అమ్మ మాట – అంగన్వాడి బాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాల్లోనే పిల్లలను చేర్పించాలని సూచించారు. ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రాలను ఆధునిక సౌకర్యాలతో నిర్వహిస్తున్నామని, త్వరలోనే అన్ని కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తున్నామని, పిల్లలకు 'అమ్మ ముద్ద' పేరుతో అల్పాహారం అందించే పైలట్ ప్రాజెక్టుకు ఆదిలాబాద్ జిల్లాను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. కేంద్రాల్లో ఉన్న ఖాళీలను త్వరలో భర్తీ చేసి, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వారి వేతనాల పెంపు దిశగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు పిల్లలే నిజమైన ఆస్తి అని అన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి మంచి అలవాట్లు నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాల గిరిజన కుటుంబాలకు చెందిన సుమారు వెయ్యి మందికి హైదరాబాద్ నగరాన్ని సందర్శించే అవకాశం కల్పిస్తామని ప్రకటించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ హరిత అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో, అంగన్వాడీ టీచర్లతో మాట్లాడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, గోలేటి సర్పంచ్ అజ్మీరా బాబురావు, ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యాం నాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కాంబ్లే అనిల్, మార్కెట్ కమిటీ ఇరుకుల్ల మంగ, తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణి, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## సామాన్య ప్రజలపై మోదీ ప్రభుత్వం భారాలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్ :** కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై భారాలు మోపిందని సిపిఐ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. మే 31, జూన్ 1 తేదీల్లో హైదరాబాద్‌లోని మగ్దూం భవన్‌లో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ, కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. విజయరామరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రభాకర్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా రాజకీయ నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీ చేపట్టిన 'ఇంటింటికి సిపిఐ' కార్యక్రమం వారం రోజుల పాటు మండే ఎండల్లోనూ బ్రహ్మాండంగా సాగిందన్నారు. సిపిఐ చేసే కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. జిల్లాలో డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన లబ్ధిదారుల కోసం ధర్నాలు, ఆందోళనలు నిర్వహించి, సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కార్మిక సంఘాల్లోని కొన్ని అవగాహన లోపాలను సరిదిద్దుకోవాలని సూచించారు. సమావేశంలో ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ కె.నారాయణ, జాతీయ కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు అజీజ్ పాషా, చాడ వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఆదిలాబాద్ జిల్లా నుండి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ముడుపు నళిని రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**ప్రజాపక్షం/నిర్మల్ :** భైంసా పట్టణంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పవార్ రామారావు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేసి, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళా సాధికారతకు దోహదపడే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు మహిళలు పాల్గొన్నారు.



## సిఎంఆర్ లక్ష్యాలు గడువులోగా పూర్తి

### కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాపక్షం/మంచిర్యాల :** రైస్ మిల్లుల నిర్వాహకులు సిఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ఎస్ఆర్ఎమ్ రైస్ మిల్లును జిల్లా అదనపు కలెక్టర్ వి.రాములుతో, గాయత్రి రైస్ మిల్లును మండల తహసీల్దార్ పుష్పలతతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని వివరించారు. రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం సిఎంఆర్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం లక్సెట్టిపేట మండల కేంద్రంలోని శ్రీరామ రైస్ మిల్లును మండల తహసీల్దార్ దిలీప్ కుమార్‌తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. దండేపల్లి మండలంలోని జై యోగేశ్వర రైస్ మిల్లు, దండేపల్లి, కొర్విచెల్మలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్‌లతో కలిసి పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని చెప్పారు.

కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు తాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతోపాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ధాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు, మండల తహసిల్దార్లు పుష్పలత, దిలీప్ కుమార్, రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### ఐఐటి అడ్వాన్స్‌డ్ ఫలితాలలో నిజామాబాద్

## కాకతీయ విద్యార్థుల ప్రభంజనం




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఐఐటి అడ్వాన్స్‌డ్ ఫలితాలలో కాకతీయ విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులతో అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచి ప్రతిభ చాటారని కాకతీయ కళాశాల చైర్‌పర్సన్ సిహెచ్.విజయలక్ష్మీ అన్నారు. 2026 ఇంటర్మీడియట్, జెఈఈ మెయిన్స్ ఇఎపిసెట్‌తో పాటు 2026 ఐఐటి అడ్వాన్స్‌డ్‌లో కూడా కాకతీయ విద్యార్థులు ముందున్నారన్నారు. హెచ్.భరత్ 1275, జె.తన్విత 1573, బి.సంధ్య 1627, ఆర్.బన్నీ 1834, ఎ.అత్రిజ్ 2361 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రామోజీరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రకటించిన 2026 ఐఐటి అడ్వాన్స్ ఫలితాలలో అత్యుత్తమ ఆల్ ఇండియా ర్యాంకులు సాధించి తమ విద్యార్థులు నిజామాబాద్ స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయిలో సత్తా చాటారన్నారు. ఈ ర్యాంకులు వేరే జిల్లాలు వేరే బ్రాంచీలను సాధించిన మార్కులు కానే కావని కేవలం నిజామాబాద్ కాకతీయలో మా విద్యార్థులు సాధించిన మార్కులు మాత్రమేనని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలన్నారు. ఈ సందర్భంగా కాకతీయ అధ్యాపక బృందానికి ఈ ఫలితాలు తరగని చెరగని ఆత్మీయ బంధాలుగా నిలుస్తాయని సంస్థ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. కాకతీయ ప్రిన్సిపాల్ సందీప్ కులకర్ణి, రణధీష్ శర్మ, అకాడమిక్ కోఆర్డినేటర్ నాగరాజు, వైస్‌ప్రిన్సిపాల్ శ్యాం బాబు సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



## అంతర్రాష్ట్ర పశువుల దొంగలు అరెస్ట్

### రెండు బోలెరో, ద్విచక్ర వాహనం స్వాధీనం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మండల కేంద్రంలోని ఎన్టీర్ చౌరస్తా వద్ద సోమవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా పోతంగల్ వైపు నుండి ఐదుగురు రెండు బోలెరో వాహనాలు, ఒక ద్విచక్ర వాహనంపై రావటంతో అనుమానం వచ్చి పోలీసులు తనిఖీ చేయగా పారిపోవడానికి ప్రయత్నించగా వారిని వెంబడించి పట్టుకుని విచారించగా అంతరాష్ట్ర పశువులు దొంగలుగా గుర్తించామన్నారు. మొత్తం 11 మందికి ఐదుగురిని పట్టుకుని వారి వద్ద నుండి 20 వేలు, ఐదు ఫోన్లు, రెండు బోలెరో వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కోటగిరి, వర్ని, కామారెడ్డి జిల్లా బాన్సువాడ, జగిత్యాల జిల్లాలో 11 కేసులలో పశువులను దొంగలించి ఒక గేదెను సుమారు సుమారు 8 వేలకు బోధన్ ఖురేషి అబ్దుల్లాకు అమ్మివేసినట్లు తెలిపారు. నవాబుసాబ్ ఖురేషి బెలోలి, నాందేడ్ జిల్లా, అస్లాం కురేసి బెలోలి, నాందేడ్ జిల్లా, ఇలియాస్ నవాబు ఖురేషి, బిలోలి, నాందేడ్ జిల్లా, షేక్ రఫీక్ ఆర్మూర్, నిజామాబాద్, మహ్మద్ రహమత్ ఇందల్వాయి (బోలెరో డ్రైవర్) నిజామాబాద్ జిల్లా ఐదుగురుని పట్టుకుని అరెస్ట్ చేసినట్లు ఏసీపీ తెలిపారు. సోహెల్ పటేల్, సయ్యద్‌సైఫ్, జియా ఖురేషి, అబుషద్, డేలా మహారాష్ట్ర నాందేడ్ జిల్లా అబ్దుల్ అజీజ్, బోధన్, నిజామాబాద్ జిల్లా వారు పరారీలో ఉన్నట్లు, వారిని త్వరలోనే పట్టుకుని అరెస్ట్ చేస్తామని తెలిపారు. అంతరాష్ట్ర పశువుల దొంగలను పట్టుకున్న ఎస్సై సునీల్‌ను సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

## మైనార్టీ విద్యార్థులకు సిఎం విదేశీ విద్యా పథకం దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** 2026 విద్యా సంవత్సరానికి స్ప్రింగ్ సీజన్ 2026కు గాను రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ ద్వారా విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించే మైనార్టీ విద్యార్థులకు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, బుద్దిస్తులు, పార్శీలు) సిఎం విదేశీ విద్యాపథకం (సిఎం ఓవర్‌సీస్, స్కాలర్‌షిప్ పథకం) దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మైనార్టీ సంక్షేమాధికారిని కె.కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో 60 శాతం మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు పీజీలో 60 శాతం మార్కులు వచ్చి పీహెచ్‌డీ చేయాలనుకునే వారు మాత్రమే అర్హులని, ఈ పథకం ద్వారా లబ్ధి పొందు విద్యార్థులు స్ప్రింగ్ సీజన్ 2026 (జూన్ 1, 2026 నుంచి 30 జూన్ 2026) వరకు ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండవలెనన్నారు. అర్హతలున్న విద్యార్థులు ధృవపత్రాలతో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయుటకు ప్రారంభపు జూన్ 1 నుంచి 30 లోగా దరఖాస్తు చేసుకుని జూన్ 31 లోగా దరఖాస్తులను అందజేయగలరని కోరారు. ఇతర వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి కార్యాలయం, నిజామాబాద్ జిల్లా, కొత్త కలెక్టరేట్ 2వ అంతస్తు రూమ్ నెం. 221 లో వివరాలకు 9700351785 కు సంప్రదించాలని కోరారు. దరఖాస్తులు ఆన్‌లైన్ చేయుటకు వెబ్‌సైట్ సంప్రదించాలని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని తెలిపారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆరోగ్య సేవలు భేష్

### మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**ప్రజాపక్షం/మెదక్ :** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. మేడ్చల్ మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసమైన వారికి ఉచిత మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నగేష్ వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలందరికి సంపూర్ణ అరోగ్యం అందించే దిశగా రెడ్ క్రాస్ సొసైటీ ముందుకు వచ్చిందని వైద్య శిబిరం ఏర్పాటు చేసి జిల్లా అధికారులతో పాటు ప్రజలకు అన్ని పరీక్షలు నిర్వహించుకున్నారని, అలాగే ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా శ్రీరాం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏలేటీ రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి జి శ్రీనివాస్ శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్ రావు, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, ఎస్సై సత్యనారాయణ, సభ్యులు శంకర్ దయాళ్ చారి, తోట శ్రీనివాస్, వేణు పాల్గొని వైద్య సేవల్లో పాలు పంచుకున్నారు.

## రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందాలి

### ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్సీ డాక్టర్. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, పారిశుద్ధ్య నిర్వహణను ఎమ్మెల్సీ పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో, వారి సహాయకులతో ఆయన స్వయంగా మాట్లాడారు. డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా..?మందులు బయటకు రాస్తున్నారా..? ఆసుపత్రి సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంది..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం ప్రభుత్వం విద్యా, వైద్యనికి 60 శాతం నిధులు ఖర్చు చేస్తుందన్నారు. పేద ప్రజలకు ఎన్‌హెచ్ఎం కింద ప్రభుత్వ ఆసుపత్రిల్లో నిధులు ఖర్చు చేసేది కేంద్ర ప్రభుత్వమే అని అన్నారు. ప్రభుత్వం పేదల వైద్యం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, దానికి తగ్గట్టుగా సేవలు అందాలన్నారు. విధుల్లో ఎలాంటి అలసత్వాన్ని, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని వైద్యులను, సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు మల్లేశం గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బచ్చేష్ యాదవ్, ఆసుపత్రి సూపరిండెంట్ పావని, నాయకులు, ఆసుపత్రి వైద్యులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అతిసార రహిత సమాజమే లక్ష్యం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత

**ప్రజాపక్షం/మంచిర్యాల :** జిల్లాలో ఐదేళ్ల లోపు పిల్లలు అతిసార బారిన పడకుండా, మరణాలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత తెలిపారు. జిల్లా కార్యాలయంలో స్టాఫ్ డయేరియా కార్యక్రమంపై ఆమె అవగాహన సదస్సు నిర్వహించారు. జూన్ 1 నుండి 15 వరకు మొదటి విడత అవగాహన కార్యక్రమాలు, జూన్ 16 నుండి జూలై 31 వరకు రెండో విడతలో ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్, జింక్ డిపోల ఏర్పాటు ఉంటుందని చెప్పారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఐదేళ్ల లోపు పిల్లలను గుర్తించి ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుతారన్నారు. తల్లులు, గర్భవతులకు అవగాహన కల్పించాలని, జాతీయ టీకాల కార్యక్రమంలో భాగంగా రోటా వైరస్ వ్యాక్సిన్ అందేలా చూడాలని సూచించారు. మారుమూల గిరిజన ప్రాంతాలు, స్లమ్ ఏరియాలు, వలస జనాభా ప్రాంతాలు, అనాథ ఆశ్రమాలపై వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అతిసార వల్ల శరీరంలో నీటి శాతం తగ్గుతుందని, వెంటనే ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని అనిత పేర్కొన్నారు. సబ్బుతో చేతులు కడుక్కోవడం, సురక్షిత తాగు నీరు, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఆరు నెలల వరకు తల్లి పాలు, తగిన పోషకాహారం ఇవ్వాలని, మరుగుదొడ్లనే వాడాలని కోరారు. రోటా వైరస్, తట్టు టీకాలు, విటమిన్ ఏ సిరప్ ఇప్పించడం ద్వారా పిల్లలను రక్షించుకోవచ్చని, ప్రజల్లో ఈ అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డిపిఒ ప్రశాంతి, సుమన్, వసుమతి, రాజేష్, నీలిమ, దిశా కోఆర్డినేటర్, సావిత్రి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

'జూన్ 2' తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం ఆవిష్కృతమైన చారిత్రక దినం. దశాబ్దాల పోరాటం, వేలాది మంది విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు చేసిన త్యాగాలకు ప్రతిఫలంగా ఏర్పడింది తెలంగాణ రాష్ట్రం. ఇది కేవలం ఒక రాష్ట్ర ఆవిర్భావ వేడుక మాత్రమే కాకుండా ప్రజల స్వీయ పాలన ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిన రోజు.


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
ధీరావత్ హన్మానాయక్
సెల్: 9959789033

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
గూది పుష్పావతి ఉపేందర్
సర్పంచ్, కొణిజర్ల, ఖమ్మం జిల్లా.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
కొడాలి గోవిందరావు
మరికంటి రమేష్ - ఉమారాణి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
ఎస్‌కె. సిలార్ సాహెబ్
ఎంపిడిఓ, తిరుమలాయపాలెం మం॥
ఖమ్మం జిల్లా.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
అధికారులు, ప్రజాప్రతినిధులు
ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
చెన్నబసంత - లక్ష్మయ్య
సర్పంచ్, గొల్లమాడ గ్రామ పంచాయతి
బట్టి భూమన్న
ఉప సర్పంచ్, గొల్లమాడ గ్రామ పంచాయతి
గొల్లమాడ గ్రామం, సర్పాపూర్ జి మండలం, నిర్మల్ జిల్లా.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
యాదవరావు
ఎంఆర్ఓ
దస్తురాబాద్ మండల్ తహసిల్దార్ కార్యాలయం, నిర్మల్ జిల్లా.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
Dr. RAJU RAY
B.E.M.S (Mumbai)
Reg.No. EHF0268
OM SAI CLINIC
ELECTRO HOMEOPATHY CENTRE
Timings: 9:30 am to 8:30 pm

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
అధికారులు, ప్రజాప్రతినిధులు
చింతకాని మండలం, ఖమ్మం జిల్లా.

మన తెలంగాణ మన గర్వకారణ
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
గ్రంధి ప్రవీణ్
ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇంచార్జ్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
జూపల్లి శశికళ, మున్సిపల్ చైర్ పర్సన్, అశ్వారావుపేట.
జూపల్లి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్, అశ్వారావుపేట.
ఇరగదండ్ల శివ శంకర్, అశ్వారావుపేట.
మక్కెళ్ల దుర్గారావు, అశ్వారావుపేట.
వంటిపల్లి మురళి, అశ్వారావుపేట.
అచ్చి వీరభద్రరావు, అశ్వారావుపేట.
చంద్రగిరి చిలకరాజు, అశ్వారావుపేట.

SHIVANI
Block Buster Results in JEE-Adv. 2026
J. BALA KRISHNA
HT: 2661700044
555 AIR
Hearty Congratulations
1329 1515 1595 2423 2476 2927
ADMISSIONS OPEN
9951617197
Shivani JUNIOR COLLEGES
వరంగల్ & హనుమకొండ 7989529231 (B), 8977192728 (G)

LITTLE FLOWER HIGH SCHOOL E/M
Vill: Rekampally, Mdl: Duggondi, Dist. Warangal. Cell: 9704217390
Nursery to 10th DAY & RESIDENTIAL
2026 TG GURUKUL CET SELECTED STUDENTS

బాణోత్ మనీషా మదన్‌లాల్
బిఆర్‌ఎస్ నాయకురాలు, వైరా.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
OUR SSC RESULTS IN 2025-26
Hearty Congratulations to our Students, Parents and Teachers
579/600 578/600 575/600 568/600 566/600 554/600 553/600 552/600 550/600 549/600 548/600 547/600 542/600
500 ABOVE 34 MEMBERS
Admissions Are in Progress
Dasi Sateesh Murthy M.Sc B.Ed.
KIWI PUBLIC SCHOOL
Kareemabad Road, S.R.R. Thota, WARANGAL.
Contact: 0870-3592843, Cell: 9849795066

మన తెలంగాణ మన గర్వం మన ఉత్సవం
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
జై తెలంగాణ ! జై జై తెలంగాణ !!
విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం
నీటి వనరులను సద్వినియోగం చేసుకుందాం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
సూర్యాపేట జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
పోలీస్ శాఖ - సూర్యాపేట జిల్లా


Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com